జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 5 | మార్చి | 2026 | పేజీలు : 5




## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ కెఆర్ నాగరాజు



హనుమకొండ మార్చి 04 (ప్రజా జ్యోతి) వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం ను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చే సిన ఆయనకు ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న మరియు అధి కారులు వేదస్వస్తి, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ప్రధాన అర్చకులు

మిగతా 2 లో...



# ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

- భూసేకరణ వేగవంతం చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- ఆదేశాలు జారి చేసిన మంత్రులు ఉత్తమ్, సీతక్క,పొంగులేటి
- ములుగు జిల్లాలో రెండవ పంటకు కూడా సాగునీరు అందించడమే లక్ష్యం – మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క,వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి 15 రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు .నష్టపరిహార వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సచివాలయంలో ములుగు జిల్లా పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై బుధవారం మంత్రులు సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టర్ దివాకరతో పాటు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ములుగు జిల్లా ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు.ములుగు జిల్లాలో సాగునీటి పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, భూ సేకరణ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు ములుగు నియోజకవర్గ పరిధిలో 1,10,632 ఎకరాల

మిగతా 2 లో...



## పన్ను చెల్లింపులో ఏలాంటి రీబెట్ అవకాశం లేదు

- హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్
- ప్రజలు ఆస్తి నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్ కు సహకరించండి
- బల్దియాకు చెందిన రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్షా

వరంగల్ సిటీ, మార్చి 04 (ప్రజా జ్యోతి): ఆస్తి పన్ను మరియు నీటి పన్ను చెల్లింపులపై ఎలాంటి రీబెట్ లేదా వడ్డీ మాఫీ అవకాశం లేదని నగర ప్రజలు గమనించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కోరారు. కార్పొరేషన్ కు బకాయిగా ఉన్న ఆస్తి, నీటి పన్నులను తక్షణమే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం హన్మకొండ జిల్లా సమీకృత కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బల్దియా రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్/కమిషనర్ మాట్లాడుతూ, గతంలో జీహెచ్ ఎంసీ మాదిరిగా పన్ను చెల్లింపులపై రీబెట్ అవకాశం ఉంటుందని కొందరు అపోహ పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో జీహెచ్ ఎంసీ అమలు చేసే

మిగతా 2 లో...

## రేషన్ కార్డుదారులకు... గుడ్ న్యూస్..

- 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!



వరంగల్, మార్చి 04 (ప్రజాజ్యోతి): రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర

మిగతా 2 లో...

## వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ప్రభ బండ్ల ఊరేగింపు

- ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మార్చి 4 (ప్రజా జ్యోతి) చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభ బండ్ల ఊరేగింపు బుధవారం వైభవంగా ప్రారంభమైంది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ ప్రభ బండ్ల ఊరేగింపును ఘనంగా ప్రారంభించారు. మండలంలోని ఖాదరపేట, గొల్లపల్లి, కోనాపురం, కాల్ నాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు

మిగతా 2 లో...

# ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి...)

ఆయకట్టు లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అధికారులు వివరించారు. దేవాదుల, ఎస్సారెస్పీ స్టేజ్–I, రామప్ప పాకాల లిఫ్ట్ ఇరిగేషన్,సమ్మక్కసారలమ్మ ప్రాజెక్టు, పోట్లాపూర్ ఎత్తిపోతల, పాలేం వాగు ప్రాజెక్టు,మోడికుంట వాగు, ఫ్లడ్ బ్యాంకులు తదితర పనుల స్థితిగతులపై మంత్రులు సమీక్షించారు. ములుగు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. భూ సేకరణకు సంబంధించి పక్షం రోజుల్లో అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తామని, అన్ని ప్రక్రియలు పూర్తైతే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూములు కోల్పోయే రైతులకు అమోదయోగ్య మైన మంచి ప్యాకేజీ అందించి అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపారు.స్వయంగా మంత్రులే రైతుల వద్దకు వెళ్లి భూసేకరణ ప్రక్రియ చేపడతామని స్పష్టంచేశారు. గత ప్రభుత్వం భూ సేకరణ, పరిహారంఅంశాల్లో మొండిగా వ్యవహరించిందని విమర్శిస్తూ,తమ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని పేర్కొన్నారు. రామప్ప – లక్నవరం ఇంటర్ లింకింగ్ పనులకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించాలని ఆదేశించారు.



దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణపై 15 రోజుల్లో మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.సమ్మక్కసారలమ్మ ప్రాజెక్టు విషయంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని,అక్కడ ముంపు బాధితులకు తగిన పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

పనుల కొనసాగింపులో ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ములుగు జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు

**ములుగు రెండవ పంటకు సాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యం – మంత్రి సీతక్క**

అనంతరం మంత్రి సీతక్క తన ఛాంబర్‌లో ములుగు పరిధిలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన దిశానిర్దేశం చేశారు.సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆదేశించారు.గత పాలకుల నిర్లక్ష్యంతో ములుగు తలాపున గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ,ఆ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ములుగు జిల్లాలో రెండవ పంటకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.

ప్రతి వాగులో ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని,అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగు మరియు తాగునీటి అవసరాలు తీర్చాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం ములుగు రైతులకు సాగు నీరు అందించలేకపోతే భవిష్యత్తులో మరింత కష్టతరమవుతుందని పేర్కొంటూ, ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సాగునీటి పనులను సమయానికి పూర్తి చేసి ములుగును సస్య శ్యామలం చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ కెఆర్ నాగరాజు



(మొదటి పేజీ తరువాయి...)

టక్కర్లు సత్యం ఆధ్వర్యంలో అర్చకులు, వేద విద్యార్థులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోర్టు పలువురు న్యాయమూర్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తమ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. అనంతరం స్నపన మండపంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా టీఎన్జీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్పొరేటర్ జన్ను షీబారాణి అనిల్, పలువురు యూనియన్ నాయకులు ఎమ్మెల్యే దుశ్శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ విషయాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

## పన్ను చెల్లింపులో ఏలాంటి రిబెట్ అవకాశం లేదు

(మొదటి పేజీ తరువాయి...)

చట్టాలు, జీడబ్ల్యూఎంసీ అమలు చేసే చట్టాలు వేర్వేరుగా ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల ఎలాంటి రిబెట్ లేదా వడ్డీ మాఫీ ఉండదని మరోసారి స్పష్టం చేశారు. నగరానికి సంపూర్ణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు అందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన పన్ను లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని అన్నారు. గతంలో పన్ను లక్ష్యాలను చేరుకోకపోవడం వల్ల కొన్ని మున్సిపాలిటీలకు నిధులు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేశారు. బల్దియా పరిధిలో ప్రస్తుతం సుమారు రూ.34 కోట్ల పన్ను బకాయిలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, పూర్తి స్థాయిలో పన్ను వసూళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన వాహనాలు, హోం గార్డుల సహకారం అందించబడుతుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి వందశాతం వసూళ్లకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ఉన్నతాధికారులతో సమన్వయం చేసి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి (నల్లా) పన్నుల వసూళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, షహజాది బేగం, బాకం సంతోష్, ఐటి మేనేజర్ రమేష్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి ప్రభ బండ్ల ఊరేగింపు

(మొదటి పేజీ తరువాయి...)

ఈ ప్రభ బండ్లను అత్యంత భక్తిశ్రద్ధలతో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కంది కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బండి హరీష్, తప్పెట రమేష్, జున్నుతుల మహేందర్ రెడ్డి, కంది కృష్ణ చైతన్య రెడ్డి, సర్పంచులు మోహన్ నాయక్, మైబూబ్ సింగ్, గూడ మహేందర్, దారా రంజిత్, మైదం రాకేష్, అజ్మీర తిరుపతి, గూగులోతు ఈర్య, గూగులోత్ నీల,పలువురు సర్పంచులు, ఉప సర్పంచ్లు మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి...)

పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**సమస్యలు:** ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15–20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

## ములుగు ఎస్ హెచ్ఓ గా ఎస్సై ఉపేందర్ నియామకం

- చార్జ్ తీసుకున్న అనంతరం ఎస్పీని కలిసిన ఎస్సై ఉపేందర్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై యు.ఉపేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి విధుల స్వీకరణను తెలియజేస్తూ మొక్కను అందించారు.ఎస్సై ఉపేందర్ 2012 బ్యాచ్‌లో ఎస్సైగా తన తొలి పోస్టింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు.అనంతరం ముత్తారం,మంథని,పెద్దపల్లి, సుల్తానాబాద్,జైపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు.ఇటీవల రామగుండం టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు.విధుల్లో క్రమశిక్షణ,నిబద్ధతతో పని చేసిన ఆయనను ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా నియమించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా పనిచేయాలని సూచించారు.జిల్లా ప్రజలతో సమన్వయం పాటిస్తూ నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటానని, పోలీస్ – ప్రజల మధ్య విశ్వాసాన్ని నమ్మకాన్ని మరింత బలోపేతమయ్యేలా విధులు నిర్వహిస్తానని ఉపేందర్ తెలిపారు.

## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

- చంద్రగ్రహణం అనంతరం ఆలయంలో సంప్రోక్షణ





**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మోదుగ పూలతో స్వామివారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 14 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు మంగళవారం చంద్రగ్రహణం అనంతరం ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రోక్షణపూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన బాలమృతం



**శాయంపేట మార్చి 4 ప్రజా జ్యోతి :** మండలంలోని తహరాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బాలమృతం పంపిణీ వ్యవహారం ఉద్రిక్తతకు దారి తీసింది. నిబంధనల ప్రకారం గర్భిణీ స్త్రీల ఫోటో నమోదు పూర్తయిన తర్వాతే బాలమృతం అందించాల్సి ఉంటుందని అంగన్వాడీ టీచర్ స్వరూపరాణి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడమే తన బాధ్యతనని చెప్పినందుకే తనపై అనవసర ఆరోపణలు, ఒత్తిడులు తెచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడినని చెప్పుకుంటూ కొమ్ము ల శివ తీవ్రంగా స్పందించారని ఆమె ఆరోపించారు. "నేనేంటో నీకు తెలియదా --- నీ సంగతి చూస్తా---" అం టూ రాజకీయ హోదా చూపిస్తూ బెదిరింపులకు దిగినట్లు పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీల ఫోటో నమోదు పూర్తయిన తర్వాతే నిబంధనల ప్రకారం అందజేస్తానని చెప్పిన మాటను వక్రీకరించి వివాదంగా మలిచారని తెలిపారు.ప్రతి నెల అదనంగా బాలమృతం ప్యాకెట్లు ఇచ్చిన విషయాన్ని పక్కనబెట్టి, ఒకసారి సరఫరా లోపం తలెత్తగానే రాజకీయ ఒత్తిడి తేవడం దురదృష్టకరమని స్వరూపరాణి విమర్శించారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బందిని బెదిరించడం సరైంది కాదని, అధికారుల సమక్షంలో పూర్తి వివరాలు వెల్లడిస్తానని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా, కోడిగుడ్లపై తేదీల ముద్రణలో తలెత్తిన వివాదంపై ఇంచార్జీ సిడిపిఓ ఉమా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. సరఫరా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సాంకేతిక లోపం చోటుచేసుకుందని పేర్కొంటూ, ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ పుణ్యవతి, గర్భిణీలు పాల్గొన్నారు.

## వీరనారాయణపురం పొదుపు సంఘ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఎల్కతుర్తి మార్చ్ 04 (ప్రజాజ్యోతి)**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధాంతి సంతోష్ (3.5/328) వీరాంజనేయ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూ అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలిసిందే మరణంతో కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో సంఘ నిబంధనల ప్రకారం నామిని అయిన సిద్ధాంతి సాయి ప్రియకు సామూహిక భీమ లబ్ధి రూ.35000 అభయా నిధి క్లెయిమ్ రూ.10,000 వ్యక్తిగత పొదుపులు రూ.5,300, బోనస్ రూ.618 కలిపి మొత్తం రూ.50,918 లను అందజేశారు. ఈ మొత్తాన్ని సమితి అధ్యక్షుడు కాగితాల నాగేశ్వర్ సమితి ఘనకులు హింగే రాజు, సంఘ అధ్యక్షుడు బచ్చ శ్రీనివాస్ చేతుల మీదుగా పాలకవర్గ సభ్యులు మరియు సంఘ ఘనకులు చదిరం రమేష్ సమక్షంలో నామినీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, సభ్యులకు కుటుంబాలకు ఇలాంటి సమయంలో సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు.

## లైన్మెన్ బడితేపురపు వెంకన్నను సన్మానించిన సిబ్బంది

- భద్రతా నియమాలను పాటించాలి ఏఈ శ్రీధర్





**రాయపర్తి మార్చి 4 ప్రజా జ్యోతి** లైన్ మెన్ డే సందర్భంగా రాయపర్తి ఏ ఈ కుంట శ్రీధర్ చేతుల మీదుగా లైన్మెన్ బడితేపురపు వెంకన్న ను బుధవారం సన్మానించడం జరిగినది. అదేవిధంగా ఏ ఈ మాట్లాడుతూ భద్రత దినోత్సవం సందర్భంగా సిబ్బంది భద్రత పాటించాలని వివరిస్తూ సకాలంలో పనులు చేయాలని తోటి కార్మికులను కూడా సన్మానించడం జరిగింది.ఎస్ ఎల్ ఐ రవీందర్1 ఎల్ ఐ బి కిషన్ ఎల్ ఐ ఏ రామ్మూర్తి ఏ ఎల్ ఎం రవీందర్ ప్రభాకర్ బీమా మరియు ప్రభాకర్, రవి రాజశేఖర్ ,రమేష్ రామకృష్ణ ,సారయ్య , మహే ష్ రంజిత్ ,వీరందరికీ లైన్మెన్ డే సందర్భంగా సన్మానించడం జరిగింది.

## చంద్రగిరి గుట్టల్లో శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో బీజేపీ నాయకులు



**దామెర, మార్చి 04 (ప్రజాజ్యోతి):**దామెర మండలం కోగిల్వాయి గ్రామ శివారులోని చంద్రగిరి గుట్టల్లో కొలువైన శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీజేపీ భద్రాది కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ఆలయ అభివృద్ధి, గ్రామ శ్రేయస్సు, ప్రజల ఆయురారోగ్యాలు మరియు సుఖసంతోషాల కోసం స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్క వనిత మహేందర్, ఆలయ అధ్యక్షులు పెరుగు కుమారస్వామి, ఛైర్మెన్ రమాకాంత్, వైస్ చైర్మన్ పున్నం వేణు, డైరెక్టర్ గన్ను సతీష్, పాలకుర్తి శ్రీనివాస్, పెరుగు స్పందన, పున్నం చందు, పెరుక శ్రీను, గ్రామ వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం – తీవ్రంగా గాయపడిన రింగుల వ్యాపారి

**ఎల్కతుర్తి మార్చ్ 04 (ప్రజా జ్యోతి)**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం నుండి ముల్కనూర్ రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం, వేగంగా వెళ్తున్న కారు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆయన రింగుల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటేశ్వర్లును ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారు ఆగకుండా వెళ్లిపోయిన నేపథ్యంలో హిట్ అండ్ రన్ కేసుగా విచారణ కొనసాగిస్తున్నారు.ఈ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ముల్కనూర్ రోడ్డులో తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## మట్టి దందాలో కొందరు విలేకరులు

- మట్టి మాఫియాతో కుమ్మక్కైన వైనం



**శాయంపేట మార్చి 4 ప్రజా జ్యోతి :** మండలంలోని మైలారం గ్రామ శివారులో ఉన్న కోస్టల్ ప్రాంతం నుండి మట్టిని 18 మంది రైతులు యదేచ్చగా అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న కొంతమంది విలేకరులు అక్కడికి వెళ్లి రైతులను బెదిరించి మాకు మండలంలో ఉన్న విలేకరులకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో రైతులు 31 వే రూ లను వారికి ముట్ట చెప్పారు. ఇంతటితో ఆగకుండా రెండు రోజుల తర్వాత మళ్లీ మండలంలోని అధికారుల కు కూడా డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీయొక్క ట్రాక్టర్లు ను జెసిపిని సీజ్ చేస్తారని రైతులను బెదిరింపులకు గురిచేసి మరో 30 వేల రూపాయలను కూడా దండుకున్నట్టు సమాచారం, ఈ విషయం మండలం వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో డబ్బులు దండుకున్న విలేకరులు మిగతా విలేకరులపై చిందులు తొక్కుతున్నారు. మండలంలో కొందరు విలేకరులు బ్లాక్మెయిల్ దందాలకు పాల్పడి ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడకుండా విచారణ చేయకపోవడం గమనార్హం.

## ఘనంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు జన్మదిన వేడుకలు




**హసన్ పర్తి,మార్చి–4(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని హసన్ పర్తి మండలం భీమారంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య జన్మదిన కేక్ కోసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు నాగరాజు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సర్దార్ రాజశేఖర్, కిరణ్ సాయి, దేవేందర్, కొండల్ రెడ్డి, బామండ్లపల్లి మహేష్, కోడం విష్ణు, శివాజీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మన్ దినోత్సవంలో రాజ్‌కుమార్‌కు ప్రశంసా పత్రం




**హసన్‌పర్తి,మార్చి–4(ప్రజాజ్యోతి)** :హసన్‌పర్తి డివిజన్ పరిధిలోని చింతగట్టు పట్టణ విభాగంలో నిర్వహించిన లైన్‌మన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని సత్కరించారు.విద్యుత్ సంస్థలో మనుషులు లేకుండానే విధులు నిర్వహించే కార్మికుడిగా పనిచేస్తున్న పోతరాజు రాజ్‌కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని సంస్థ అధికారి కర్నాటి వరుణ్‌రెడ్డి అందజేశారు. హసన్‌పర్తి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రాజ్‌కుమార్ విద్యుత్ వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించడంతో ప్రజల మన్ననలు పొందారు.ప్రశంసా పత్రం స్వీకరించిన రాజ్‌కుమార్‌ను విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, స్నేహితులు అభినందించారు.

# రమనీయం..కమనీయం..శ్రీనివాసుని కళ్యాణం





**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి,అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీవారి కళ్యాణానికి ఆలయ అనువంశిక ధర్మకర్త పట్టు వస్త్రాలు స మ ర్పించారు. బుధ వార ం మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన కళ్యాణ తంతు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ బ్రాహ్మణ పండితులు జిలకర బెల్లం పెట్టి మాంగల్య ధారణ గావించారు.గోవింద నామస్మరణతో భక్తుల జయ జయ ద్వానాల మధ్య శ్రీనివాసుని కళ్యాణ వేడుక కన్నుల పండుగగా జరిగింది.భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనంద పరవశులయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వైకుంఠ వాసుని కల్యాణాన్ని తిలకించడానికి వాజేడు,ఏటూరు నాగారం,మంగపేట,కన్నయ్య గూడెం,చర్ల మండలాలతో పాటు చతిస్గడ్ రాష్ట్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో మండల కేంద్రంలోని పురవీధులన్నీ భక్తులతో కిటకిటలాడాయి.భక్తి భావం వెల్లివిరిసింది.దేవాదాయ శాఖ,ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు వేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతార్పణ చేశారు.కొంతమంది భక్తులు వాటర్ బాటిళ్లు,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరలో సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి.

## సి ఏ సాయి గిరిధర్ కు ఘన సన్మానం



**భూపాలపల్లి జిల్లా షాప్ రిపోర్టర్ మార్చి 4 (ప్రజా జ్యోతి )** సి ఏ సాయి గిరిధర్ ను జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బుధవారం మండల కేంద్రంలోని జామ మస్జిద్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు తాజోద్దీన్,మౌజన్ బషీర్ ఖాన్ కమిటీ సభ్యులతో కలిసి సాయి గిరిధర్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఠాకూర్ కేసర్ సింగ్ చిరు ఉద్యోగం చేసుకుంటూ తన కుమారుడు సాయి గిరిధర్ ను ఉన్నత విద్యను అందించడం అభినందనీయమని,గ్రామానికి గర్వకారణమని అన్నారు.గ్రామంలోని విద్యార్థులందరూ సాయి గిరిధర్ తో పాటు గ్రామంలో ఉన్నత విద్యనభ్యసించిన వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత భవిష్యత్తుకు ప్రయత్నించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముజాఫర్ ఖాన్, కార్యదర్శి మినహాజ్ బేగ్, మజీద్,ఎండి షాహిన్ ఖాన్, ఎండి ఇర్షాద్, గయాస్ ఖాన్, శ్రీనివాస్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ విద్యార్థులకు జామెట్రీ బాక్స్, పరీక్ష పాడ్లను పంపిణీ చేసిన సర్పంచ్ వేణు

**రాయపర్తి మార్చ్ 4 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం మైలారం గ్రామ సర్పంచ్ చిర్ర.వేణు పదవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్ మరియు ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు పదవ తరగతి ఎగ్జామ్ సందర్భంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ మెంబర్స్, జడ్.పి.హెచ్.ఎస్ మైలారం హెచ్.ఎం మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

- **కేయూ వైస్ చాన్స్ లర్ ఆచార్య కే ప్రతాప్ రెడ్డి**



**వరంగల్ సిటీ, మార్చి 04(ప్రజాజ్యోతి ):**విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకొని అత్యున్నత శిఖరాలకు ఎదగాలని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం భారత్ వికాస్ పరిషత్ (బివిపి ) ఓరుగల్లు శాఖ అధ్వర్యంలో యూనివర్సిటీ లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ సెమినార్ హాల్లో నిర్వ హించిన వందేమాతరం పోటీల బహుమతి ప్రధానోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్ రెడ్డి పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి బివిపి అధ్యక్షుడు డా. సుధీర్ కుమార్ అధ్యక్షత వహించగా, బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ గౌరవ అతిథిగా హాజరై, బి.వి.పి. విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బివిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు సతీష్ కుమార్, కామర్స్ విభాగం ప్రిన్సిపాల్ నర్సింహాచారి, బివిపి బాధ్యులు కె. సత్యనారాయణ, బి. వెంకట్ రెడ్డి, చంచల్ అగర్వాల్, గోవింద రాజులు, సంతోష్ రెడ్డి వి.సి. రామారావు పాల్గొన్నారు.సుమారు 30 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులతో పాటు, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు రామచంద్ర మూర్తి, సురేష్, చక్రపాణి తదితరులు హాజరైనారు.

## తరిగొప్పల మండల కేంద్రం కొత్త తండాలో ఘనంగా హోలీ వేడుకలు




**తరిగొప్పుల మర్చి 4 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని కొత్తతండాలో సర్పంచ్ ధనుష్ నాయక్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి సర్పంచ్ రంగులు చల్లుకుంటూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. యువత, పెద్దలు కలిసి స్నేహభావంతో హోలీని జరుపుకోవడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా సర్పంచ్ ధనుష్ నాయక్ మాట్లాడుతూ, “హోలీ పండుగ మనసులను కలిపే పండుగ. గ్రామంలో ఐక్యత, సౌహార్ద వాతావరణం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలి” అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూక్య కాశినియా, భూక్య రాజు, గుగులోత్ రాజశేఖర్, భూక్య మహేష్, గుగులోత్ ప్రవీణ్, బానోత్ ఈశ్వర్, భూక్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## వలలో చిక్కిన వానప్రస్థం.. ప్రాణం పోసిన మానవత్వం!



**చెన్నారావుపేట మార్చి 4 (ప్రజా జ్యోతి)** ఆహారం కోసం వెతుక్కుంటూ వచ్చిన ఆ చిట్టి ప్రాణానికి అదృశ్య వల ఉరితాడులా మారింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఆ రామచిలుకను చూసి ఓ రైతు హృదయం ద్రవించింది. వివరాల్లోకి వెళ్తే..అమీనాబాద్ గ్రామానికి చెందిన షేక్ ఇమాం బుధవారం ఉదయం తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి బయలుదేరారు. మార్గమధ్యంలో రహదారి వెంబడి ఉన్న మొక్కజొన్న తోట రక్షణ కోసం వేసిన పక్షి వలలో ఒక చిట్టి రామచిలుక చిక్కుకొని ఉండటాన్ని గమనించారు. వల నుంచి బయటపడేందుకు అది చేసిన ప్రయత్నంలో నరాలు తెగిపోయేలా విలవిలలాడుతోంది.నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ చిలుకను చూసి ఇమాం చలించిపోయారు. అత్యంత జాగ్రత్తగా వల తాళ్లను తొలగించి, దానికి ప్రాథమిక ఉపచారం చేశారు. కాసేపటికి కోలుకున్న ఆ చిలుకలు స్వేచ్ఛగా ఆకాశంలోకి ఎగిరిపోయింది.నోరు లేని జీవి ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకోలేకపోయాను. అది మళ్లీ గాల్లోకి ఎగిరినప్పుడు కలిగిన తృప్తి మాటల్లో చెప్పలేను షేక్ ఇమాం చెప్పుకొచ్చారు.

## చెన్నారావుపేట మండలంలో ఘనంగా బీఆర్ఎస్ ప్రభ బండ్ల ఊరేగింపు

- **ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



**చెన్నారావుపేట మార్చి 04 (ప్రజా జ్యోతి )** మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రభ బండ్ల ఊరేగింపు బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. కోనాపురం, ఈర్య తండ, గొల్లపల్లి, అక్కల్ చెడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రభ బండ్లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడంలో ప్రభ బండ్ల ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని, భక్తిభావంతో పాటు గ్రామాల మధ్య ఐక్యతను ఇవి పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న,మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లైన్మెన్ దివస్ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గణపురం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జాతీయ లైన్మెన్ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యుత్ రంగానికి వెన్నెముకగా నిలిచిన లైన్‌మెన్‌ల సేవలను గుర్తించడం, వారి నిస్వార్ధ సహకారాన్ని గౌరవించడం కోసం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ , విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏ ఈ వెంకటరమణ ఆధ్వర్యంలో లైన్మెన్ లకు సన్మానించారు, అనంతరం కేక్ కట్ చేసి జాతీయ లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

- పేరుకే రెండు షాపులు ఒకేచోట మద్యం విక్రయాలు
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఒకే వైన్ షాప్ తో సిండికేట్ దందా
- విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా
- రెండు వేరువేరుగా షాపులు ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్
- ఎక్సైజ్ శాఖ అధికారుల తీరుపై నిరసన






**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గణపురం మండల కేంద్రంలో మద్యం షాపులు రెండు సిండికేట్ గా ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్న విషయాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజావాణిలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గణపురం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి రెండు మద్యం షాపులు మంజూరు కాగా రెండు నెలల క్రితం మద్యం షాపు యాజమానులు సిండికేట్ ద్వారా ఒకటే వైన్ షాప్ ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు జరుపుతూ మరో వైన్ షాప్ ద్వారా గ్రామాల్లో బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారని జిల్లా ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశామని యువకులు తెలిపారు. మండల కేంద్రంలోని కొత్తపల్లి సమీపంలో రెండు షాపులు ఒకే దగ్గర ఏర్పాటు చేయడంతో ప్రధాన రహదారి పక్కన లారీలు, భారీ వాహనాలు, ద్వి చక్ర వాహనాలు నిలుపుతూ ప్రమాదకరంగా మారిందని తెలిపారు. అదే విధంగా 50 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మద్యం కోసం సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.రెండు మద్యం షాపులు ఒకే చోట ఏర్పాటు చేసి ఒక షాపు ద్వారా మద్యం విక్రయాలు, మరోసారి బెల్ట్ షాప్ విక్రయాలు జరుపుతున్నారని వేసవికాలంలో మద్యం ప్రియులకు ఒకే వైన్ షాప్ ఉండడంతో సరిపడా ఫ్రిజ్ లు లేకపోవడంతో చల్లని బీర్లను అందించడం లేదని తెలిపారు. దీంతో మద్యం షాపుల యాజమానులు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి రెండు మద్యం షాపులను వేరువేరుగా ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మండల కేంద్రంలోని ధర్నా నిర్వహిస్తామని అన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** గురువారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33KV పెద్దాపూర్ ఫీడర్ లో చెట్లు కొట్టడం జరుగుతోంది కావున కొండాపూర్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

- చంద్రగ్రహణం అనంతరం ఆలయంలో సంప్రోక్షణ







**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 05** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మోదుగ పూలతో స్వామి వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 14 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు మంగళవారం చంద్రగ్రహణం అనంతరం ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రోక్షణపూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## ములుగు ఎస్ హెచ్ఓ గా ఎస్సై ఉపేందర్ నియామకం

- చార్జ్ తీసుకున్న అనంతరం ఎస్పీని కలిసిన ఎస్సై ఉపేందర్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై యు.ఉపేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి విధుల స్వీకరణను తెలియజేస్తూ మొక్కను అందించారు. ఎస్సై ఉపేందర్ 2012 బ్యాచ్‌లో ఎస్సైగా తన తొలి పోస్టింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు.అనంతరం ముత్తారం,మంథని,పెద్దపల్లి, సుల్తానాబాద్,జైపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇటీవల రామగుండం టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు.విధుల్లో క్రమశిక్షణ,నిబద్ధతతో పని చేసిన ఆయనను ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా నియమించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా పనిచేయాలని సూచించారు.జిల్లా ప్రజలతో సమన్వయం పాటిస్తూ నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటానని, పోలీస్ – ప్రజల మధ్య విశ్వాసాన్ని నమ్మకాన్ని మరింత బలోపేతమయ్యేలా విధులు నిర్వహిస్తానని ఉపేందర్ తెలిపారు.

## సాదాబైనమాలను వెంటనే క్రమబద్ధీ కరించాలి ఆర్డీవోకు బీజేపీ వినతి



**నర్సంపేట మార్చి 4 (ప్రజా జ్యోతి)** నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సాదాబైనామా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బుధవారం నర్సంపేట ఆర్డీవో కి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు సాదాబైనామాల అమలు విషయంలో రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని రైతులు భూ హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అధికారులు స్పందించి ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సాదాబైనామాలు అమలు కాకపోవడం వల్ల క్రయ విక్రయాలు, ఋణాల విషయంలో రైతులు నష్టపోతున్నారని అన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలు తెలిసినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని రాణా ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు.నర్సంపేట పట్టణ మరియు శివారు ప్రాంతాల్లోని రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్తుర్లపల్లి జిపి నూతన భవనానికి భూమిపూజ





**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనం భూమి పూజ కార్యక్రమం బుధవారం వెల్తుర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ ఎంపిడిఓ మూడ్ రాజు హాజరై కొబ్బరి కాయ కొట్టి పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తొలిసారిగా వెల్తుర్లపల్లి గ్రామ పంచాయతీకి వచ్చిన పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డికి, ఎంపిడిఓ మూడ్ రాజుకు సర్పంచ్ వార్డు మెంబర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్తుర్లపల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్,పిఆర్ ఏఈ సాయి ప్రకాష్,మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్,ఉప సర్పంచ్ గనవేని స్వామి, వార్డ్ మెంబర్లు కాట్ల రజిత, పెండెల స్వప్న,సలీం పాషా, బూర్గుల సుమలత శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన సర్పంచ్ గూగులోతు సునీత శ్రీనివాస్

**రాయపర్తి మార్చి 4 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,జింకురాం తండా గ్రామంలో బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ముఖ్య అతిథిగా పాల్గొని,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన జింకురాం తండా సర్పంచ్ గుగులోత్ సునీత శ్రీనివాసు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య సర్వన్,1వ వార్డ్ గుగులోతు శ్రీనూ,2వ వార్డ్ గుగులోతు మైబు,3వ వార్డ్ లకవత్ సురేష్,4వ వార్డ్ భూక్య జ్యోతి 5వ వార్డ్ మలోతు సునీత స్థానిక నాయకులు యాకు నిమ్మ రవి ప్రశాంత్ మనోజ్ ధర్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.